

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 4 | ఆగస్టు | 2025 | పేజీలు : 15




# మింగేశారు...!

- సర్కార్ కు చేరని సీఎంఆర్
- సీఎంఆర్ బియ్యాన్ని దారి మళ్లించేశారు
- మిల్లర్ల పై ఉదాసీనత
- బియ్యం రికవరీ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 3, మేజర్ న్యూస్...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎంఆర్ కు సంబంధించిన బియ్యాన్ని కొందరు మిల్లర్లు మింగేశారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. మింగిన బియ్యం విలువ కోట్లలో ఉన్న బియ్యాన్ని మింగిన మిల్లర్ల నుంచి రికవరీ చేయడంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. పెండింగ్ బకాయిల రికవరీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేస్తున్న అధికారులు కొంత నిర్లక్ష్యం చేస్తున్నట్లు కనిపిస్తుంది. కట్టడి చేయాల్సిన పౌర సంబంధాల శా ఖ అధికారులలో కొందరు మిల్లర్లకు కొమ్ముకాస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గడువు తీరిన బియ్యాన్ని గానీ, బియ్యానికి సరిపడా డబ్బులు కానీ రికవరీ చేయకుండా తాత్సారం చేస్తున్నారు. పెండింగ్ బకాయిలను రికవరీ చేయాలని ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్న అధికారులు పెద్దగా మిగతా 2లో..



## ఈతకు వెళ్లి అనంత లోకాలకు

స్నేహితుల దినోత్సవం రోజు మండలంలో తీవ్ర విషాదం 2 లో



## నేడు ,రేపు నీటి సరఫరా బంద్

డక్ట్ నిర్మాణ పనులలో భాగం గా కొనసాగుతున్న పైప్ లైన్ మార్పు పనులు 2 లో

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా



హనుమకొండ, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన సౌమ్యామిశ్రా కు భద్రకాళి శేషు , ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 177 చిన్నారులకు విముక్తి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ 2 లో





## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా

మొదటి పేజీ తరువాయి..

అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. సౌమ్యామిశ్రా వెంట శుభం ప్రకాష్ ఐ.పి. ఎస్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఆదివారం కూడా కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఈతకు వెళ్లి అనంత లోకాలకు

మంగపేట, ఆగస్టు03, సూర్య(మేజర్ న్యూస్):సరదాగా స్నేహితులతో కలిసి వాగులో ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన విషాదఘటన మంగపేట మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన బూర్గుల అభిషేక్ (22 ) ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహితులతో కలిసి గ్రామానికి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న గౌరారం వాగుకి ఈతకు వెళ్లి అందులో గల్లంతు కావడంతో అతనితో వెళ్లిన స్నేహితులు ఈ విషయం కుటుంబ సభ్యులకు గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో గజ ఈత గాళ్ళ సహాయంతో గాలించి వెలికి తీయగా అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. అభిషేక్ డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దనే తల్లి తండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడని. చేతికందిన కొడుకు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 177 చిన్నారులకు విముక్తి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 0 3 మేజర్ న్యూస్ సూర్య: ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 177 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గత నెల జూలై మొదటి తేదీ నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 177 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించినట్లు తెలిపారు. ఇందులో 149 మంది బాలలు, 28 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు 97మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీల్లో గుర్తించిన 177 చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## నేడు ,రేపు నీటి సరఫరా బంద్

వరంగల్ టౌన్, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ శివ నగర్ ప్రాంతం లో డక్ట్ నిర్మాణ పనులలో భాగం గా పైప్ లైన్ మార్చుతున్న నేపద్యం లో రెండు రోజుల పాటు (సోమ, మంగళ వారాల్లో) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా కాశీబుగ్గ సర్కిల్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు. 34 వ డివిజన్ లోని అన్ని ప్రాంతాల తో పాటు 35 వ డివిజన్ పరిధి లోని ఎసి రెడ్డి నగర్ ప్రాంతం లోని మొత్తం ఏరియా తో పాటు నందూర్ బార్ హోటల్ లేన్,గంగా దేవి హోటల్ లేన్, ఎస్సీ వాడ, సిక్కు వాడ లేన్, పెద్ది మల్లా రెడ్డి నగర్ తో పాటు 38 వ డివిజన్ కు చెందిన రుద్ర మాంబ నగర్,పోచమ్మ టెంపుల్ లేన్, ఫోర్ట్ రోడ్ ప్రాంతాల్లో రెండు రోజులు (సోమ, మంగళ వారాలు) నీటి సరఫరా జరగదని అట్టి ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఇంచార్జి ఈ ఈ కోరారు.

# మింగేశారు...!

మొదటి పేజీ తరువాయి..

పట్టించుకోవడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### బియ్యం మింగిన మిల్లర్లు....

సీఎంఆర్ సంబంధించి బకాయి పడిన బియ్యం సుమారు 200 కోట్ల కు పైగా ఉంటుందని ఎన్స్ ఫోర్స్ మెంట్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో సీఎంఆర్ ధాన్యం తీసుకున్న మిల్లర్లలో కొందరు మిల్లర్లు తిరిగి చెల్లించలేదు. రాష్ట ఎన్స్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 1.16 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు తేల్చారు. దాని విలువల సుమారు 200 కోట్ల పైగా ఉంటుందని అంచ న వేసినట్లు సమాచారం. ధాన్యం కాజేసిన మిల్లర్లు వాయిదాల మీద వాయిదాలు పెడుతున్నారే తప్ప సర్కారుకు చెల్లించడం లేదు.అధికారుల అలసత్వాన్ని అసరా చేసుకుని బియ్యం మింగిన మిల్లర్లు నోటీసులను పెద్దగా లెక్క చేయడం లేదు. పైగా ఆ ఏమవుతుందిలే కేసులు పెడితే చూద్దామనే ధోరణిలో కనిపిస్తున్నారు. కాగా చిన్న కారణాలతో రేషన్ డిలర్ల పై 6 ఏ కేసులు నమోదు చేసే అధికారులు కోట్ల విలువైన బియ్యాన్ని మింగేసిన మిల్లర్ల ను పట్టించుకోకపోవడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అధికారులు గుర్తించిన ప్రకార హనుమకొండ జిల్లాలో 15 వేల మెట్రిక్ టన్నులు, వరంగల్ జిల్లాలో 36 వేల మెట్రిక్ టన్నులు, మహబూ బాబాద్ జిల్లాలో 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పక్కదారి పట్టినట్లు నిర్ధారించారు. అయినా ఇంత పెద్ద మొత్తంలో మిల్లర్లు వద్ద పెండింగ్ లో ఉన్నా అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి ఏళ్ల తరబడిగా ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా సొంతానికి వాడుకోవడం అంటే దుర్వినియోగం చేసినట్లే. మిల్లర్లకు రాజకీయ అండదండలు కూడా ఉండడంతో అధికారులు ధైర్యం చేయడం లేదని తెలుస్తోంది. రోజులు గడుస్తున్న రికవరీ చేయకపోవడం అంటే ప్రభుత్వానికి నష్టం చేసినట్టేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికై నా అధికారులు పెండింగ్ బకాయిల రికవరీ పై దృష్టి సారించాల్సిన అవసరంఉంది.

### నోటీసులతో కాలయాపన

బకాయిపడిన బియ్యానికి సంబంధించి డబ్బులు చెల్లించాలని బియ్యం బొక్కేసిన మిల్లర్లకు నోటీసులు ఇవ్వడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆర్ ఆర్ యాక్ట్ కింద రికవరీ చేయాలని ఆయా తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఆయా మిల్లుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయాలని ఆస్తుల మార్పిడి జరగకుండా చూడాలని సబ్ రిజిస్ట్రార్ కు ఆదేశాలిచ్చి చేతులు దులుపుకున్నారు. సీఎంఆర్ కు సంబంధించిన బియ్యం ఇవ్వకుండా వాడేసుకున్న మిల్లర్ల నుంచి రికవరీ చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారో అధికారులకే తెలియాలనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పెండింగ్ బకాయిలను రికవరీ చేయా లని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా అధికారులు పెద్దగా పట్టించుకోడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.


# సమాజ హితాన్ని కోరుకునే వారి సంఖ్య పెరగాలి

## మనసు- మనిషి‘పుస్తకావిష్కరణ సభలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి

హనుమకొండ, ఆగస్టు 03, మేజర్ న్యూస్ సూర్య: సమాజ హితాన్ని కోరుకునే వారి సంఖ్య పెరిగినప్పుడే అద్భుతాలు సృష్టించ గలుగుతామని తెలంగాణ తొలి శాసన సభాపతి, శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సైకాలజిస్ట్, కౌన్సిలింగ్ ఎక్స్ పర్ట్, ఉదయం మాజీ పాత్రికేయులు మెండు ఉమామహేశ్వర్ రాసిన‘మనసు –మనిషి‘పుస్తకావిష్కరణ సభ ఆదివారం హనుమకొండ కిషన్ పురాలోని వాగ్దేవి ఆడిటోరియంలో జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ పాత్రికేయులు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ కసి మరియు కృషి ఉంటేనే మనిషి ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతాడన్నారు. ఎన్నో ప్రతికూలతలను చిన్ననాటి నుండి ధైర్యంగా ఎదుర్కొని ఎదిగిన వ్యక్తి పుస్తక రచయిత మెండు ఉమా మహేశ్వర్ తన అనుభవాల సారాన్ని మనసు – మనిషి పుస్తకంలో దర్శింపచేశాడన్నారు. ప్రస్తుత సమాజంలో మానవజాతి కలుషితమైపోయిందనీ, ఇది అణు బాంబు కన్నా ప్రమాదకరంగా మారిందన్నారు. మన జీవితాలు ఉదయం కల్తీ తో ప్రారంభమై కల్తీతో ముగుస్తున్నాయన్నారు. మనుషులను నాలుగు రకాలుగా తాను విభజించానని వారే క్రియేటర్స్ ,ఇమిటేటర్స్, స్పెక్టేటర్స్, ఫ్రస్టేటర్స్ అన్నారు. అద్భుతాలు సృష్టించే వారంతా అతి సాధారణ కుటుంబాలనుంచే వచ్చారన్నారు ఎన్టీఆర్, ఎలాన్ మస్క్ లాంటి వారు అదే కోవకు చెందిన వారన్నారు. ఆవిష్కరణ సభకు ప్రధాన వక్తగా విచ్చేసిన సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు పుస్తక విశ్లేషణ చేస్తూ మనిషిని నియంత్రించే మనసు మన చేతిలో లేదని అది మార్కెట్ శక్తుల నియంత్రణలోకి వెళ్లిందన్నారు. బహిర్గత శక్తులు మనుషులను మాయ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనసు– మనిషి పుస్తకంలో రచయిత మెండు ఉమా మహేశ్వర్ అన్ని కోణాలను స్పర్శించారన్నారు. పుస్తకాన్ని ఇటీవల మరణించిన తన సోదరుడు ప్రముఖ జర్నలిస్ట్ మెండు శ్రీనివాస్ కు అంకితం ఇవ్వడం సోదరుల మధ్య ఉన్న ఆప్యాయతకు నిదర్శనం అన్నారు. ప్రపంచమంతా ఇప్పుడు ఇన్ స్టా ‘గ్రామం‘అయిపోయిందన్నారు. వ్యక్తిత్వ వికాసం అన్నది విలువల పునాది మీద నిర్మాణం కావాలన్నారు. ప్రస్తుత సమాజంలో విలువలు, ఆదర్శాలు కరువయ్యాయి అన్నారు. నిరక్షరాసుడితో పాటు, ఉన్నత చదువులు చదివిన వారు కూడా మనసు మీద నియంత్రణ కోల్పోయి అనేక ఆకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు. మనిషి హార్డ్వేర్ అయితే మనసు సాఫ్ట్వేర్ అన్నారు, వ్యక్తిత్వ వికాసానికి ఈ పుస్తకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పుస్తకావిష్కరణ సభలో రచయిత మెండు ఉమామహేశ్వర్, అతిథులు ప్రముఖ సైకాలజిస్ట్ జి. నాగేశ్వరరావు, పిఆర్టియు హనుమకొండ మండల శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మైమ్ కళాధర్, మిమిక్రీ ఆర్టిస్ట్ రాంపల్లి సదాశివ, సమావేశ సమన్వయకర్త ఆర్. లక్ష్మణ్ సుధాకర్ , ఉదయం పూర్వపాత్రికేయులు, మేధావులు పాల్గొన్నారు. చివరగా రచయిత మెండు ఉమా మహేశ్వర్ ని ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన, వివిధ ఉపాధ్యాయ సంఘాల పక్షాన ఘనంగా సత్కరించారు.







# వేలాడుతున్న విద్యుత్ తీగలు

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం**

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సాగు చేస్తున్న రైతన్నలు**

**ఆదమరిస్తే అంతే సంగతులు**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు**

**ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా**

**అధికారల తీరు పట్ల అన్నదాతల మండిపాటు**

తరిగొప్పుల ఆగస్టు 3 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పులో మండలంలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న అన్నదాతల ప్రాణాలు పోయే స్థితిలో ఉన్న కూడా విద్యుత్ శాఖ అధికారులు ఇటువంటి చర్యలు తీసు కోవడం లేదంటూ తరిగొప్పుల మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుల ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా? అని విద్యుత్ అధికారులపై మండల రైతులు తీవ్రంగా అసహనం వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ పనులకు అడ్డంగా మారుతున్నాయి చాలా ఏళ్ల క్రితం వేసిన స్తంభాలా మధ్య దూరం ఉండడంతో తక్కువ ఎత్తుకు తీగలు వేలాడుతున్నాయి చేతికందే ఎత్తులో ఉండడంతో అన్నదాతలు ఎప్పుడూ ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు ఫలితంగా మిగతా సమయాల కంటే అన్నదాతలు వ్యవసాయ పనులు చేసుకునేటప్పుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి స్తంభాల మధ్య దూరం ఉండడంతో విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తాకి ప్రమాదాలు జరిగిన సంఘటనలు మండలంలో చాలానే ఉన్నాయి కొంతమంది పలుకుబడి ఉన్న వారు మాత్రమే పనులు జరుగుతున్నాయని సాధారణ వ్యవసాయ రైతులకు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న సమస్య అలాగే కొనసాగుతోంది తక్కువ ఎత్తులో ఉండడంతో సాగు చేసే సమయంలో ఇబ్బందులు తప్పుతున్నాయని కర్రలు ఆసరాగా చేసుకుని దుక్కులు దిద్దుతున్నారు దీనితో పాటుగా వరి సాగు చేసిన తర్వాత వారిని కోసే సమయంలో విద్యుత్ తీగలు కిందికి ఉండడం వల్ల పొలాల్లోకి హార్వెస్టర్లు రావడం లేదు ఒకవేళ వచ్చినా మిగతా దానికంటే సమయాన్ని ఎక్కువగా కావడంతో రైతులు ఈ రకంగా కూడా ఆర్థికంగా నష్టపోతున్నారుమండలంలోని చాలా గ్రామాల్లో పరిస్థితి ఇలానే ఉన్నాయని తరిగొప్పుల మండల రైతులు పాపయ్య ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రైతులు అధికారులను కోరారు.



**నర్సాపూర్ రైతు**

**ఎంగల నర్సయ్య**

మా వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి ఇటీవల దున్నేటప్పుడు విద్యుత్ షాక్ కూడా గురయ్యామని వారు తెలిపారు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే వారు లేరని వారు ఆ పోయారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త

# సైనికుడిలా పనిచేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

నడి కూడ ఆగస్టు 3 మేజర్ న్యూ సూర్య : ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మండల సమన్వయ కమిటీ సభ్యుడు పాడి ప్రతాపరెడ్డి అన్నారు. కంటాత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో మాట్లాడారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లో మరింత పాతుకపోయే విధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పనిచేయాలని కోరారు,రాబోయే స్థానిక ఎన్నికలో గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన సంక్షేమ పథకాలు అందుతున్నాయి,కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం సహాయనిధి,రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, బోనస్ 500 రూపాయలు, మహిళలకు ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం,500 రూపాయల గ్యాస్ సిలిండర్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, నూతన రేషన్ కార్డులు,పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,ఇందిరమ్మ ఇల్లు,200 యూనిట్ల ఉచిత కరెంట్,రాష్ట్రంలో నాణ్యమైన విద్యా వైద్యం అందించడం, జరుగుతుంద అన్నారు., గ్రామ



ప్రజల చిరకాల కోరిక హై లెవెల్ బ్రిడ్జిని తీసుకొని రావడం పనులు పూర్తి చేయించడం కూడా జరుగుతుంది,ఎవరు ఊహించని విధంగా నాలుగు లైన్ల రోడ్డు కూడా పరకాల నుంచి ఎర్రగట్టుగుట్టకు తేవడం అభివృద్ధికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు,బూత్ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

హసన్పర్తి, ఆగస్టు 3, మేజర్ న్యూస్ (సూర్య): హసన్ పర్తి వాసవి క్లబ్ అధ్వర్యంలో ఆదివారం స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఫ్రెండ్షిప్ డే ను పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు ముందుగా ఫ్రెండ్షిప్ డే కేక్ కట్ చేసి, ఫ్రెండ్షిప్ డే బాండ్స్ ధరించి మాట్లాడుతూ.. స్నేహానికి మించింది మరొకటి లేదని, ఆపదలో ఆదుకునేవాడు, కష్ట సుఖాల్లో పాలు పంచుకునేవాడే స్నేహితుడని, ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులకు సమానం కాని ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానమని ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన సూక్తి అక్షరాల నిజమని, మంచి స్నేహం మన ఉన్నతికి ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరి అప్పని శంకర్, కోశాధికారి నాగమల్ల మాధవశంకర్, మాజీ అధ్యక్షులు వెలగందుల భీష్మనాధం, గౌరిశెట్టి




కృష్ణమూర్తి, చిదర కరంచంద్, అప్పని రమేశ్, నాగమల్ల రవిందర్, సంద్రు నటరాజ్, భూపతి కృష్ణమూర్తి, సంద్రు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లిగూడెం లైబ్రరీని డిజిటల్ లైబ్రరీ గా మార్చుతాం

**గ్రామంలోని గ్రంథాలయాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

**మర్రిపల్లి గూడెం లోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతాం**

**ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్**

కమలాపూర్ ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య : మర్రిపల్లి గూడెం లోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కోసం ఎంప్లాయిస్ అసోసియేషన్ దోహదపడుతుందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, ఎండి అజ్మత్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. గతంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కలకలలాడేవని కానీ ఇప్పుడు ప్రభుత్వ బడులు మూతపడే స్థాయికి వచ్చాయని మళ్ళీ ఆ ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కార్యచరణ చేస్తున్నామని అన్నారు. గ్రామంలోని గ్రంథాలయాన్ని పునః ప్రారంభం అయిందని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులు, ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయం ద్వారా చారిత్రాత్మక విషయాలను తెలుసుకోవచ్చని, ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి డిజిటల్ లైబ్రరీ గా తీర్చిదిద్దే ఆలోచన ఎంప్లాయిస్ అసోసియేషన్ చేస్తుందని చెప్పారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మాస్ చొక్కారావు, ఎండి హుస్సేన్, కందుగుల రవీందర్, యార ఐలయ్య, గట్టు అచ్యుత్, యార శ్రీనివాస్, కొలను రాములు, గాండ్ల సంపత్, ఎలిమి మహాజన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మెరుగైన అభ్యాస ఫలితాలకై ఏఐ



ఏఐ ద్వారా...స్ఫూర్తి పథం

కలెక్టర్ వినూత్న ఆలోచనకి ప్రతిబింబం

గమ్యం తెలిసిన వేళ... ప్రతి అడుగు ధైర్యంతో

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య:ప్రస్తుతం నడుస్తున్న సాంకేతిక యుగానికి తగ్గట్లుగా విద్యారంగం కూడా మారాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం అలోచించి విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి నేటి ఆధునిక కాలానికి తగ్గట్లు విద్యా ఉండాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ ని  పరిచయం చేసిందని దీనిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలావివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సాంప్రదాయ బోధన పద్ధతుల్లో తరగతి గదిలో ఉన్న ప్రతి విద్యార్థికి ఒకే విధంగా బోధన ఉంటుంది.కానీ ప్రతి విద్యార్థి అభ్యాస శైలి వేరుగా ఉంటుందని, కొందరికి విజువల్ లెర్నింగ్ బాగా నచ్చుతుంటే, మరికొందరికి ఆడియో లేదా ప్రాక్టికల్ పద్ధతులు  నచ్చుతాయన్నారు. ఇలాంటి సమయంలో ఏఐ ఆధారిత విద్యా ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన అభ్యాస పద్ధతులను అందిస్తాయని ఇవి వారి బలహీనతలు, శక్తిమంతమైన అంశాలను విశ్లేషించి, దానికి తగిన అభ్యాస మార్గాన్ని సూచిస్తాయన్నారు. కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును ప్రేరేపిస్తుందని, స్మార్ట్ కంటెంట్, సాంప్రదాయ బోధనా పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడమే కాకుండా, మొత్తం అభ్యాస ప్రక్రియ  ప్రాధాన్యత ను అలాగే ఇంటరాక్టివిటీని మరింత పెంచుతుందన్నారు. పాఠశాలల్లో తెలివైన ఏఐ సాంకేతికతను చేర్చడం వల్ల ఉపాధ్యాయులు సమయం తీసుకునే పనులను ఆటోమేట్ గా చేయడం ద్వారా విద్యార్థులు తమ కేరిర్ పైన దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గమ్యం లేని ప్రయాణం, లక్ష్యం లేని శ్రమ అన్నీ వృథా – ఈ వాక్యం జీవిత సత్యాన్ని ప్రతిబింబిస్తుంది అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.చదువులో చక్కటి తెలివి తేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నప్పటికీ, సరైన దిశ నిర్దేశం లేకపోవడం వల్ల క్షేత్ర స్థాయి సందర్శన లకు వెళ్ళినప్పుడు, భవిష్యత్ లో మీరు ఏ కేరిర్ లో కొనసాగాలి అని అడిగినప్పుడల్లా, ఆ విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల తోచిన సమాధానాన్ని తోటి విద్యార్థులు చెప్పిన లక్ష్యాన్నే ఇతరులు చెప్పడం గమనించిన జిల్లా కలెక్టర్  రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థుల జీవితాల్లోకి వెలుగుల మెరుపులు నింపే  స్ఫూర్తి పథం అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం యశ్వంత్ పూర్ పాఠశాల నుంచి ప్రారంభించారు. నాలుగు మంచి మాటలు చెప్తే,అవి ఒక నాలుగు రోజులు మాత్రమే గుర్తు ఉంటాయని... కానీ ఒక దృశ్యాన్ని చూస్తే.. అది మనసులో ఉండిపోతుందని భావించి ఇందుకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ ని ఎంపిక చేసి దీని ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల అంతర్గత శక్తులు, ఆసక్తులు, స్వభావ లక్షణాలను గుర్తించి, వారి బలాల ఆధారంగా తగిన లక్ష్యాన్ని నిర్ధారించేందుకు పునాది వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్ఫూర్తి పథం  కార్యక్రమం ద్వారావిద్యార్థుల ఫోటోలను ఏఐ ద్వారా చార్ట్ జిపిటి లో అప్లోడ్ చేసి ఆ లక్ష్యానికి అనుగుణంగా దృశ్యాన్ని సృజనాత్మకంగా మలిచి, ప్రింటౌట్ తీసి తరగతి గదిలో అతికిస్తారన్నారు .ఈ ప్రక్రియ వల్ల విద్యార్థుల్లో ఒక దృఢ సంకల్పాన్ని, నిరంతర ప్రేరణను నెలకొల్పుతుందని తెలిపారు. ప్రతి రోజు తమ లక్ష్యాన్ని ప్రతిబింబించే చిత్రాన్ని చూసే విద్యార్థి, క్రమంగా ఒక సానుకూల దృక్పథంతో, గమ్యాన్ని చేరేందుకు స్ఫూర్తిని, దిశను, ధైర్యాన్ని పొందుతారన్నారు. దీనిలో సాంకేతికత, ఉపాధ్యాయుల పలు దశల మార్గనిర్దేశనం సమన్వయం కావడం ఒక విశిష్టత అని పేర్కొన్నారు. ఏం చదవాలో... ఎలా చదివితే... తమ కేరిర్ ఉన్నతంగా మారుతుందని విద్యార్థులు గ్రహించే అవకాశం ఉంటుందని, అప్పుడు పాఠశాల కు క్రమం తప్పకుండ వస్తారన్నారు. రోజురోజుకి ప్రభుత్వ పాఠశాలలో భోధన జిల్లా విద్యాశాఖ పక్షాన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిబద్ధతను, చిత్తశుద్ధిని చాటిచెప్పుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. స్ఫూర్తి పథం కేవలం విద్యా కార్యక్రమం కాదు, ఓ విద్యార్థి జీవిత మార్గదర్శకం! అని చెప్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తమ పిల్లల భవిష్యత్  కోసం ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకుకలెక్టర్ స్ఫూర్తి  ప్రధాత గా నిలిచిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులు  సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు.



# నూతన గృహ నిర్మాణానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల భూమి పూజ



తొర్రూర్ ఆగస్టు 3 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో ఆదివారం నాడు ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , ఆమె భర్త  రాజారాంమోహన్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి , ఆమె భర్త డాక్టర్ రాజేందర్ రెడ్డి కలిసి తమ సొంత గ్రామమైన చెర్లపాలెంలో నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన  చేశారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై నేతల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.  గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నాయకురాళ్లు, యువజన ప్రతినిధులు నేతలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి  మాట్లాడుతూ చెర్లపాలెం మా కుటుంబానికి అత్యం త ఆత్మీయమైన గ్రామం. ఇక్కడ ఇల్లు నిర్మించుకోవా లనే మా కల నేడు భూమి పూజతో నెరవేరుతోం దిఅన్నారు.ఇక్కడే ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాం, అని తెలిపారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి  మా ట్లాడుతూ. గ్రామ ప్రజలతో కలిసి మమేకమవుతూ, వారి సమస్యల





పరిష్కారానికి ముందుం డడమే మా బాధ్యతగా భావి స్తున్నామన్నారు. ఇల్లు పూర్తయ్యాక ప్రజలకు అందు బాటులో ఉంటూ గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగ వంతం చేస్తాము అని అన్నా రు. కార్యక్రమంలో నియో జకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ని యోజకవర్గ యువజన నాయ కులు, మహిళ నాయకులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేత లు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు బంధుమి త్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ఆ గుండె



**అధికారిగా మండలంలో**
**తనదైన ముద్ర వేసుకున్న గుండె బాబు**

**నిత్యం ప్రజా సమస్యల**
**పరిష్కారం కోసం తాపత్రయం**

**గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు**
**ఏ లోటు రాకుండా చర్యలు**

**పాలన పరంగా ప్రజలు,రాజకీయ నాయకుల**
**మన్ననలు పొందిన ఎంపీడీవో గుండె బాబు**



కమలాపూర్ ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు మండలంలోని పల్లెలు తిరుగుతూ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజా ప్రతినిధులు లేని లోటు లేకుండా పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేస్తూ గ్రామాల్లోఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఏ కాలానికి అనుగుణంగా ఆ కాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. చాలా వరకు ప్రభుత్వ అధికారులు తమ పని తాము చేసుకున్నమా కుటుంబంతో కలిసి ఎంజాయ్ చేశామా అన్నట్టు ఉంటారు కానీ కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు మాత్రం అలా కాదు అని నిరంతరం ప్రజల కోసం మండల అభివృద్ధి కోసం ఏదో ఒకటి చేయాలని పరితపిస్తారు అని ప్రజలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం ఆయనకు జేజేలు కొడుతారు. వర్షాకాలం లో అధిక వర్షాలు కురుస్తున్న సమయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం అయి గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తు ముందుకు వెళ్తున్నారు. వర్షాలను లెక్క చేయకుండా గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెడతారు. గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో పల్లె డాక్టర్ సిబ్బంది తో సమావేశం అయి ప్రజల ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా అవగాహన కల్పించేలా చూడాలని ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లాలని సూచనలు చేస్తూ గ్రామానికి పట్టుకొమ్మలు ఆశా కార్యకర్తలే గ్రామాన్ని ఆరోగ్యంగా ఉంచాలని ఉత్సాహ పరుస్తూ ఉంటారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి సామాన్యుని వలె ఓపి తీసుకొని వైద్య పరీక్షలు చేయించుకుని ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్యం సరిగా అందిస్తున్నారా లేదా అని ఆరా తీస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు వినియోగించుకోవాలని రోగులకు సూచిస్తుంటారు. అలా మండలం ఆరోగ్యంగా ఉండేలా శ్రమిస్తూ ఆరోగ్య మండలంగా జిల్లాలో మొదటి వరుసలో నిలిచేలా తనదైన శైలిలో పాలనను కొనసాగిస్తున్నారు. అలాగే వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా అధికారులతో సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తూ ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపు చేసుకోవాలని సూచనలు చేస్తుంటారు. గ్రామాల్లోకి వెళ్తూ ఎండ దెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరిస్తుంటారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఉన్నతాధికారులకు చేరవేస్తూ సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయడం లో ఎంపీడీవో గుండె బాబు ముందు వరుసలో ఉంటారు. ఇటీవలే ఆకస్మికంగా ప్రభుత్వ హాస్టళ్లను సందర్శిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నారు. నాణ్యమైన ఆహారం అందించడం లో ఎక్కడ నిర్లక్ష్యం వహించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.



ఎంపీడీవో అకస్మిక తనిఖీ లతో హాస్టల్ వార్డెన్ లకు భయం పట్టుకుంది. గాఢ నిద్రలో ఉన్న హాస్టల్ వార్డెన్ లు ఉలిక్కి పడి లేచి అప్రమత్తం అవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎదురైనా అతి పెద్ద సవాలు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ పథకం. ప్రభుత్వం అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం ఆ ప్రక్రియలో ఎన్నో సవాళ్లు. అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకుల ఒత్తిళ్ల మధ్య అర్హులైన వారి జాబితా తయారు చేయడం అంత సులువు ఎం కాదు అలాంటి సవాలు ను కూడా అతి సులువుగా అధిగమించారు. ఇప్పటివరకు కూడా ఆయనను ఏ పార్టీల నాయకులు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో విమర్శించిన వారే లేరు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్తూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచిస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే సామాగ్రిని అమ్మాలని అధిక ధరలకు ఎవరైనా సామాగ్రిని అమ్మితే తమకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు భరోసా కల్పిస్తున్నారు. ఇలా ప్రజల కోసం పాలన చేసే అధికారి ఉండడం అదృష్టమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నా విద్యభ్యాసం అంత ప్రభుత్వ హాస్టల్ లోనే గడిచింది. ప్రభుత్వ హాస్టల్ లో వసతులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా చూసిన వాడిని. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని రాత్రింబవళ్ళు చదివే వాడిని. గ్రూప్ 1 ఆఫీసర్ గా ఉద్యోగం లో చేరిన తరువాత నా ముందు ఉన్న లక్ష్యం పేద ప్రజలకు అండగా నిలవాలని. కమలాపూర్ మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి ప్రధానంగా విద్య,వైద్యం మీదనే ఎక్కువగా దృష్టి పెట్టాను. బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలు మాత్రమే ప్రభుత్వ హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసిస్తూ ఉంటారు. అలాంటి విద్యార్థులకు హాస్టల్ లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా నాణ్యమైన ఆహారం అందించాలని రెండు మూడు నెలలకు ఒక సారి ప్రభుత్వ హాస్టళ్లను సందర్శిస్తూ ఉంటాను. విద్యార్థులతో మాట్లాడుతూ వారితో మధ్యాహ్న భోజనం చేస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు గొప్ప స్థాయిలో ఉండాలని ఒక పూట పస్తులుంటూ చదిస్తుంటారు. అలా ఎన్నో కళలతో హాస్టల్ కి పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు అడిబాశలు కాకుండా ఉండేందుకే హాస్టళ్లను సందర్శించడం జరుగుతుంది. అలాగే వైద్యం ఈ రోజుల్లో చాలా ఖరీదైందని భావించి సీజనల్ వ్యాధుల సమయంలో గ్రామాల్లో పర్యటించి పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమావేశం అయి ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి కే వచ్చేలా చూడటం జరుగుతుంది. మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ నేతృత్వంలో వైద్య బృందం మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. డెంగ్యూ,మలేరియా,సీబీపీ వంటి పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు డబ్బులను ఆదా చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోజు వారీగా కనీసం 5 నుండి 15 మంది వరకు వివిధ ఆరోగ్య సమస్యలతో అడ్మిట్ అవుతున్నారు. హనుమకొండ కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మెరుగైన వైద్యం అందడంతో ఇక్కడే అడ్మిట్ అవుతున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన అద్భుతమైన ఉద్యోగాన్ని పొంది ప్రజలకు సేవ చేయడంలో చాలా తృప్తిగా ఉంది.

**-కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు**



# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు

**ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి**

పరకాల, ఆగస్టు03, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై ఎమ్మెల్యే రేవూరి పంపిన ఎజెండా చదివి వినిపించారు అనంతరం ఎజెండా చర్చ నిర్వహించారు. గత నాలుగు వారాల్లో జరిపిన కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో జరిగిన పురోగతి పై చర్చ నిర్వహించినట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ చట్టసభల్లో , విద్యా ,ఉద్యోగాల్లో 42 శాతం అమలు పై ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఢిల్లీలో తలపెట్టిన ధర్నా కు సంఘీభావం తెలిపినట్టు తెలిపారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో జరిగిన అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలపై చర్చ



నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సూమారు వంద మంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని మరోసారి రుజువైంది

### మండల యూత్ ప్రెసిడెంట్ మద్దిరాజేష్

### పదేళ్లపాలనలో జరగనిరేషన్ కార్డుల పంపిణీ

### కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది




నెల్లికుదురుఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని మరోసారిరుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ మద్ది రాజేష్ అన్నారు. ఆదివారం సూర్యప్రతినిధితో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులతోప్రజల ప్రభుత్వం అని రుజువైందనిఅన్నారు.గత ప్రభుత్వ పదేళ్లు పాలించినప్పటికీనిరుపేద ఏ ఒక్కరికైనాఇండ్లు ఇవ్వలేదని,ఒక్క రేషన్ కార్డు కూడాజారీ చేయలేనిమోసపూరిత ప్రభుత్వం ప్రజలను దోచుకుందనిఅన్నారు. ప్రభుత్వం అమలుపరిచే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయనిఅన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కూడాకాంగ్రెస్ విజయంసాధిస్తుందని అన్నారు.

## నూతన ఆఫీస్ ప్రారంభం



పరకాల, ఆగస్టు 03: పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండెల భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేకల శ్రావణ్ చేతుల మీదుగా గూడెల్లి రాహుల్ విక్రమ్ బార్ అసోసియేషన్ కోశాధికారి నూతన ఆఫీస్ ను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పరకాల కోర్ట్ న్యాయవాదులు పి. వేణు, రమేష్, అడ్వకేట్ క్లర్క్ రాకేష్, ఉంది సలీమ్, టి యు జె ఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా హనుమకొండ జిల్లా అధ్యక్షులు గూడెల్లి నాగేంద్ర, హనుమకొండ జిల్లా ఫోటో గ్రాఫర్ యూనియన్ కార్యదర్శి గూడెల్లి శివకుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థిని కళాశాలలోనే మృతి

హనుమకొండ టౌన్, ఆగస్టు 03 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16)అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతోంది. కాగా విద్యార్థిని కుటుంబీకులకు ఎలాంటి సమాచారం అందించకుండానే మృత దేహాన్ని కళాశాల యాజమాన్యం వరంగల్ ఎంజీఎం కి తరలించారు. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజిఎంకు మార్చురీకి తరలించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇదిఇలా వుంటే మృతురాలు రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభ్యమైంది. కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాలని ఆ లేఖలో శివాని తన ఆవేదన వ్యక్తం చేసింది.






## రంగరాజు భాస్కర్ నేటితరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ఇంటెలిజెన్స్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ గా పని చేసిన రంగరాజు భాస్కర్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం ఇంటెలిజెన్స్ ఎస్పీ గా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ జిల్లా ఇంటెలిజెన్స్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రంగరాజు భాస్కర్ ను హన్మకొండ సుబేదారి లోని రాధ గ్రాండ్ బ్యాంకేటు హాల్ లో పూలమొక్క అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి నేడు ఇంటెలిజెన్స్ ఎస్పీ హోదాలో పదవీ విరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి నేటి తరం పోలీసులకు ఇంటెలిజెన్స్ ఎస్పీ రంగరాజు భాస్కర్ ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విశ్రాంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతకాలమైన చిరస్మరణీయంగా నిలిచే మధురానుభూతి స్నేహం







### 1992, 94 సంవత్సర బ్యాచ్ విద్యార్థులు

### ఘనంగా 1992,94 విద్యార్థులఆత్మీయ సమ్మేళనం

నెల్లికుదురు ఆగస్టు 3 మేజర్ న్యూస్ (సూర్య) : ఎంతకాలమైనాఎంత దూరానఉన్న చిరస్మర ణీయంగా నిలిచేమధురానుభూతి స్నేహం. ఆదివారం మండలంలో నిమునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 199294 సంవత్సర పదవతరగతి విద్యార్థులుఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మొదటగాజ్యోతి ప్రజ్వలన చేసి ఇటీవల కాలంలో మృతి చెందిన ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులను స్మరించుకుంటూమౌనం పాటించారు విద్య నేర్పిన గురువులకుగౌరవంగా ఆత్మీయ వందనాలు చేసి శాలువాలుకప్పిసత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలో అందరూ ఒక దగ్గర విద్యను అభ్యసించి వారి వారిజీవన విధానం లో పలు ప్రదేశాలలో స్థిరపడి ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొనిఆత్మీయంగా పలకరించుకు న్నారు. ఈరోజుఫ్రెండ్షిప్ డే కావడంతోఆత్మీయంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొనిచిన్ననాటి స్మృతులను జ్ఞాపకం తెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులురామారావు, భద్రారెడ్డి, వీరభద్రయ్య, వీరమల్లు, సుందరాచార్యులు, రామానుజాచార్యులు, వీరస్వామి, నరసింహరావు, అంతయ్య, యాకిరెడ్డి,శ్రీనివాసచార్యులు,బుచ్చిరెడ్డి,విద్యార్థులు నల్లానిప్రవీణ్ రావు, అవిరెండ్ల అశోక్,యదునూరి అశోక్,రవి కిరణ్,మద్దెల కుమారస్వామి, పోతరాజు నరేష్,యాసముల యాకసాయిలు,గుర్రాల రవి,రామగిరి బుచ్చిబాబు, అచ్చ ఉపేందర్, ఉబ్బని అనిల్,ఇర్నాకి రాములు, తాళ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి రామిరెడ్డి,సందుల గోపాల్, శ్రీపాల్ రెడ్డి,మంజుల ,జ్యోతి, వీణ, స్వరూప, శాంత, శ్రీమతి,సుమతి,నిర్మలబ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

### ఇచ్చిన మాట ప్రకారం బాలవికాస నిర్వహణ కోసం 5 లక్షల రూపాయల నిధులను కేటాయిస్తా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ, ఆగస్టు 0 3, మేజర్ న్యూస్ సూర్య: కాలనీలలో అంతర్గత డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ సమస్యల ను దశలవారీగా పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో బాల వికాస సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజును బాలవికాస సంస్థ



ప్రతినిధులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ఏ టి డబ్ల్యూ కార్డులను ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బాల వికాస అనేది ఒక స్వచ్ఛంద సంస్థ అని అన్నారు పట్టణ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ రంగాలలో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా, భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర అభివృద్ధి కోసం పనిచేసే ఒక ప్రముఖ సంస్థగా పరిగణించ బడిందన్నారు. బాలవికాస



సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, స్థిరమైన అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. నీటి నిర్వహణ, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం మరియు జీవనోపాధి వంటి వివిధ రంగాలలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళుతుందన్నారు. బాలవికాస సంస్థ గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా



వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి వనరులను సమకూరుస్తుందని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తుందన్నారు.భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం బాలవికాస నిర్వహణ కోసం 5 లక్షల రూపాయలను నా నిధుల నుండి కేటాయిస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. కాలనీలలో అంతర్గత డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ సమస్యలను దశలవారీగా పూర్తి చేయించే బాధ్యత తనదేనన్నారు. మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 ఫోన్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , బాలవికాస సంస్థ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### కాలనీ అభివృద్ధి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలపై ఆరా

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ,కాలనీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతానని హామీ

హనుమకొండ టౌన్, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ కాకతీయ కాలనీలో శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా స్థానిక సిక్కు సమాజ సభ్యులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ముందుగా అక్కడ నిర్మాణంలో ఉన్న సిక్కుల గురుద్వార్ ఆలయాన్ని సందర్శించి పరిశీ లించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన అవసరమైన అన్ని అధికార అనుమతులు, సాంకేతిక సహాయాల కోసం తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పక్కనే ఉన్న గురుద్వార్ను దర్శించిన ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి సిక్కు పెద్దలతో ముచ్చటిం



చారు. కాకతీయ కాలనీలోని రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. కాలనీలో ఎదురవుతున్న మౌలిక వసతుల లోపాలను గుర్తించి, సైడ్ నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల కోసం సంబంధిత అధికారులకు వెంటనే నివేదికలు సిద్ధం చేయాలని ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అక్కడ నివసిస్తున్న సిక్కు కుటుంబాల జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇంకా అర్హులుగా ఉండి పథకం అందకపోతే, వెంటనే సంబంధిత అధికారులను కలవాలని నిజమైన అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు అయిన హరి సింగ్ స్వగృహంలో ఎమ్మెల్యే తేనేటివిందు స్వీకరించారు. ఈ సందర్భంగా హరిసింగ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జాఫర్ , సీనియర్ నాయకులు పులి రాజు, బీమా వినయ్,వరుణ్ బాబు,అనిల్,గోపి సారయ్య, ఆజాద్ సింగ్, దీప్ సింగ్, దర్శన్ సింగ్, పరమేశ్వర్ సింగ్, మహేందర్ సింగ్, పూజారి సింగ్, తారు సింగ్ తదితరులు పాల్గొన్నారు.






## లయన్స్ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### చింతల సురేష్ ఆర్థిక సహకారంతో కార్యక్రమాలు

తొర్రూరు ఆగస్టు 3 మేజర్ న్యూస్ (సూర్య): చింతల సురేష్ ఆర్థిక సహకారంతో అవసరార్థులకు చేయూత. ఈరోజు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చింతల సురేష్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మొదటగా తొర్రూరులోని పాటి మీద శివాలయంలో టీచర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం గావించి పాటిమీద దేవాలయం అర్చకునికి పూజా సామాగ్రి పంపిణీ మరియు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అవసరార్థులకు పండ్లు బ్రెడ్, పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మాటేడు లోని గ్రామపంచాయతీ సిబ్బందినీ శాలువాతో సన్మానించి బ్రెడ్ పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న గారు మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవ మార్గం సేవ లక్ష్యంతో పనిచేస్తుందని, ఈరోజు చింతల సురేష్ జన్మదిన సందర్భంగా అవసరార్థులను గుర్తించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మాటేడు లోని గ్రామపంచాయతీ సిబ్బందికి వారి శ్రమను గుర్తించి శాలువాతో సన్మానించి బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగిందనీ అన్నారు. జన్మదినం జరుపుకుంటున్న చింతల సురేష్ ఆదివారం ఆదివారం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జన్మదిన సేవ కార్యక్రమాల్లో భాగంగా అవసరార్థులకు చేయూతను అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కూడా సేవ మార్గాన్ని అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింతారామయ్య పాల్గొన్నారు .



# తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు



హన్మకొండ, ఆగస్టు 03, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11 వ తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్ 20 లో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పరుగు పందెం,లాంగ్ జంప్,హై జంప్ క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు.5000 మీటర్లలో పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన బాల బాలికల క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూరానున్న రోజులలో వరంగల్ క్రీడా రంగానికి హబ్ గా మారుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానికంగా ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారని తెలిపారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా,వైద్యం,వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడా రంగంపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. మా హయాంలో





చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ వేదికగా రాష్ట్ర స్థాయి క్రీడలకు నిర్వహించడం అభినందనీయం, స్థానికంగా ఎటువంటి అవసరం ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్, సారంగం , క్రీడా ప్రతినిధులు,అధికారులు,వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 03, మేజర్ న్యూస్ సూర్య: పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో , ఏ. ఎస్. ఐ వివిఎల్ ఎన్ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ జె. కేశవ్, కానిస్టేబుల్ యం. ఎల్లయ్య, నాల్గవ తరగతి ఉద్యోగి కె. యాదయ్య లు ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీరు అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో అదనపు డిసిపి, శ్రీనివాస్, ఆర్. ఐలు నాగయ్య, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన వరంగల్ కుడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్

హనుమకొండ టౌన్, ఆగస్టు 0 3 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ బాల సముద్రంలోని కాళోజి కళాక్షేత్రం, హంటర్ రోడ్ లోని కుడా ల్యాండ్, భద్రకాళి మాడవీధులు, కాకతీయ మ్యూజికల్ గార్డెన్స్ , వరంగల్ బస్ స్టాండ్ పరిసరాలను ఆదివారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి, నూతన పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బీసీలంతా ఏకం కావాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్



పరకాల, ఆగస్టు 03, మేజర్ న్యూస్ సూర్య: బీసీలంతా ఏకం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ అన్నారు. ఆదివారం పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంతా ఏకమయే సమయం ఆసన్నమైందని , రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పరకాల మండల బీసీ నాయకులు కోడెల సతీష్, ఏదునూరి లింగన్న, చిర్ర హరీష్, కాసగాని సాయికుమార్, రాస రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు గా మారబోయిన సునీల్ ఉపాధ్యక్షులు గా బండి చందు, ప్రధాన కార్యదర్శి గా నుటేంకి, కార్యదర్శులు బొజ్జం శివప్రసాద్, నుటేంకి దినేష్, కోశాధికారి గా మంద రవీందర్ లు ఎన్నికైనట్టు మల్లేశం గౌడ్ తెలిపారు.



# కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు

గణపురం ఆగస్ట్ 0 3 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ.15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు వేలు అందజేశారు.









## ఇనగా ల పరామర్శ



పరకాల, ఆగస్టు 0 3 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి షబ్బీర్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆదివారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మృతి ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఇనగాల గన్ మెన్ నోమల మహేష్ తండ్రి మొగిలి ఇటీవల మృతి చెందగా ఆదివారం కుడా చైర్మన్ ఇనగాల మొగిలి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ చేపట్టినటువంటి రాస్తారోకో సంఘీభావం తెలిపిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



వెంకటాపురంనూగూరు ఆగస్టు మూడు సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సిపిఎం పార్టీ చేపట్టినటువంటి రాస్తారోకో ఆరో తారీకు నిర్వహించబోయే బందు కుమండల తెలుగుదేశం పార్టీ పూర్తి సంఘీభావ ప్రకటిస్తుంది గత 20 రోజులుగా ఇసుక ర్యాంపుల్లో దగ్గర ఉన్నటువంటి లారీలు పార్కింగ్ స్థలం నిర్మాణం చేసుకోవాలని అలాగే ధ్వంసం మైన రోడ్లను బాగు చేయాలని ఆర్టీసీ బస్సులు వెంటనే తిరగాలని చెప్పేసి గత 20 రోజులుగా తెలుగుదేశం పార్టీ వివిధ దశల్లో పోరాటం చేస్తూనే ఉంది పోరాటా దశాల క్రమంలో ఆరోజే చెప్పాం ఏ సంఘమైన ఏ పార్టీ అయినా ఈ కార్యక్రమం చేస్తే వారితో కలిసి నడుస్తామని ఇచ్చిన మాట ప్రకారం రేపు నాలుగో తారీఖు జరగబోయే రాస్తారోకోకు ఆరో తారీకు జరగబోయే వెంకటాపురం బందుకు మేము తెలుగుదేశం పార్టీ మండల వెంకటాపురం తెలుగుదేశం పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు వ్యాపార వర్గాలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలని చెప్పి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం కాబట్టి మన ప్రాంత అభివృద్ధి కోసం మన ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు రావడం కోసం దౌన్సమైన గుంతలు పడ్డ రోడ్లు బాగు చేసుకుని ఈ నిరసన కార్యక్రమాలు ఈ బంధు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ తరపున కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ తాళ్లూరు లక్ష్మణరావు అలాగే జిమిడి రామారావు రమేష్ ఆలోకం నరేష్ ఎల్లమాటి మంజునాథ్ ఆత్మకూరు పట్టాభిరామారావు గోరంట్ల రాఘవయ్య పాల్గొనడం జరిగింది.



## అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 5వ వర్ధంతి సభ

వెంకటాపురంనూగూరు ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో చిట్టెం ఆది నారాయణ అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 5వ వర్ధంతి సభ ఆదివారంజరిగింది . ఈ సభ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గ్యానం .వాసు పూలమాల వేసి మాట్లాడుతూ ,ఏజెన్సీ ముద్దుబిడ్డ రాజయ్య అని కొనియా డారు, భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గానికి మూడు సార్లు సిపిఎం పార్టీ నుంచి ఎం ఎల్ ఏ పోటీచేసి విజయం సాధించి గిరిజనులు ,బడుగు బలహీన వర్గాల అభ్యుతనకు పాటుబడి కష్ట,సుఖాల్లో పాలు పంచుకొని ఏజెన్సీ అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు,ఇప్పటికి రాజయ్య లేని లోటు తీరనిది అన్నారు, భవిష్యత్ లో రాజయ్య ఆశయాలను సాధించాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కుమ్మరి శ్రీను,చారి,మండల నాయకులు, దేవమణి, మాణిక్యం, ప్రసాద్, పోశాలు, రమణయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు ఎస్ఎఫ్ఐ మద్దతు

**ఆరవ తేదీన జరిగే బందును జయప్రదం చేయండి**

**మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో నూతన బిల్డింగ్ మంజూరు చేయండి**




వెంకటాపురంనూగూరు ఆగస్టు 3 సూర్య మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలకు ఎస్ఎఫ్ఐ మద్దతు ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం వెంకటాపురం మండలంలో ని చొక్కాల ప్రభుత్వ పాఠశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం జోష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు సూరవేడు ఏదిరా ఆలు బాకా ప్రాంతాల నుంచి వందలాదిమంది విద్యార్థులు చదువుకోవటానికి వెంకటాపురం మండల కేంద్రానికి వస్తుంటారు రోడ్లు సరిగా లేక గుంతలు ఉండటం వలన వాహనాలకు ఇబ్బంది విద్యార్థులు కళాశాలకు రావాలంటే రోడ్లు పూర్తిస్థాయిలో లేక విద్యార్థులు మార్గమధ్యలో ఆగిపోతున్నారన్నారు ఆ విద్యార్థులకు కళాశాలకు రావడానికి రోడ్లు పూర్తిస్థాయిలో వేయించాలని డిమాండ్ చేశారు దాంతోపాటు కలిపాక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రారంభమైన కానుంచి ఇప్పటి వరకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్య అందకపోవటం వలన నష్టపోతున్నారని అన్నారు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఆరో తారీకు జరిగే బందును ప్రైవేటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ పాఠశాలలో బంధు జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలు,మండల నాయకులు హర్ష,అభిలాష్,హేమంత్,నిరంజన్, రామ్ చరణ్, నాగ చైతన్య,తదితరులు పాల్గొన్నారు.



# భారీగా టేకు కలప పట్టివేతరెండు వాహనాలు స్వాధీనం





వెంకటాపురం, నూగూరుఆగస్టు 3, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున టేకు కలప అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.రామచంద్రపురం సమీపంలో ఒక వాహనం, వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం వద్ద మరో వాహనాన్ని అధికారులు అడ్డగించారునమ్మదగిన సమాచారం ఆధారంగా అప్రమత్తమైన అధికారులు, సతీస్గడ్ ప్రాంతం నుండి రెండు వేర్వేరు పికప్ వాహనాల్లో టేకు దుంగలు తరలిస్తున్న దృశ్యాలను గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకున్నారుఈ వాహనాల్లో ఒక్కొక్కటిలో ఎనిమిది టేకు దుంగలు లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ. 4 లక్షలకుపైగా ఉంటుందని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శుద్ధపల్లి వంశీకృష్ణ తెలిపారు. పట్టుబడిన వాహనాలను వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించిన అధికారులు, ఈ అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి, సంబంధిత నివేదికను ఫారెస్ట్ ఉన్నతాధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలోరామచంద్రపురం సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ అధికారులు



లక్ష్మయ్య, శేషు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## చిన్నారులను ఆశీర్వదించిన సోదా

పరకాల, ఆగస్టు 03: పరకాల మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య మనవడు, మనమరాలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఆశీర్వదించారు. పరకాల మున్సిపల్ 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య కూతురు, అల్లుడు గార్ల కుమారుడు మొదటి పుట్టినరోజు, కుమార్తె కర్ణ వేదన గుడేప్పాడ్ లోని ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో జరగగా కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద – సుధాకర్ రెడ్డి , పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ బండి సదానందం గౌడ్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## అంబేద్కర్ సేవారత్న అవార్డు అందుకున్న గబ్బెట సుధాకర్



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 03,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి ఉంటున్న గబ్బెట సుధాకర్ ఇటు విధుల్లో చురుకుగా పని చేస్తూ అటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎన్నో కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తున్నందుకు గుర్తించిన లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సంస్థ వారు ఆదివారం హైదారాబాద్ లోని త్యాగరాయ గానసభ వేదిక మీద అంబేద్కర్ సేవారత్న అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తాను చేపట్టిన సేవాకార్యక్రమాలకు ఇంతటి గుర్తింపు వస్తుందని అనుకోలేదన్నారు. ఇప్పటినుండి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళతానని తనను గుర్తించి అవార్డు అందజేసిన లలిత కళా సమాఖ్య నిర్వాహకులకు వెన్నంటే ఉంటూ తనను ఆదరించిన గురువులకు,స్నేహితులకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మల్హార్, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్ – లత శ్రీ దంపతుల నూతన గృహప్రవేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, బిఆర్ఎస్ నాయకులు అజ్మీర బాలాజీ, జక్కుల లక్ష్మణ్, నారా సమ్మయ్య, మందపల్లి శ్రీధర్, నారా రవి, అజ్మీరా దేవేందర్, రత్నాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి

జఫర్ గడ్, ఆగస్టు 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కోణాచలం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రడపాక ఇందిరయ్య తల్లి రడపాక యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం వారి కుటుంబాన్ని స్టేషన్ ఘనాపూర్ తాజా మాజీ జడ్పిటిసి మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి పరామర్శించి తన సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన యాకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, జనగాం జిల్లా దళిత నాయకులు డాక్టర్ కుమార్ స్థానిక నాయకులు ఉన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగానిగా అక్కిరం నాయక్



మల్హార్, ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య : లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా హాట్కార్ అక్కిరామ్ నాయక్, అజ్మీర సమయ నాయక్ ను మల్హార్ రావు మండల అధ్యక్షునిగా ఆదివారం నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ అందించారు. మలహర్ మండలంలోని ఆడువాలపల్లి గ్రామానికి చెందిన అక్కిరామ్ కొన్ని సంవత్సరాలుగా లంబాడ హక్కుల పోరాట సమితి ఉద్యమంలో జాతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కిరామ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్ను ఉన్నందుకు రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ కు, జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## సబ్ జైల్లో ఘనంగా స్నేహితుల దినోత్సవం...



**మహబూబాబాద్ ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య)**

హబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆదివారం జైలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది ఒకరి నొకరు ఆప్యాయంగా స్నేహబంధ కంకణాలు కట్టుకున్నా అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమమైన బంధం స్నేహ బందమన్నారు. కుల మత, ప్రాంత, భాషా బేధాలకు తావివ్వని ఆత్మీయ బంధమే స్నేహమని తెలిపారు. యుగాలనాడే సాక్షాత్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు, కుచేలుడు స్నేహబందం విలుప తెలిపిన విషయం మరువరాదన్నారు. సమాజంలో అరమరికలు లేని స్నేహం మానవాళి అభ్యున్నతికి దిక్సూచాన్నారు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది సదానిరంజన్, బోడ వెంకన్న, ఖలీల్, మురళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా పోతున్న చెరువునీరు

### కామారం శివారు లోని బ్రాహ్మణపల్లి చెరువు మత్తడి శిథిలావస్థ పట్టించుకోని అధికారులు



**ఆత్మకూరు ఆగస్టు 03, మేజర్ న్యూస్ (సూర్య):**

ఆత్మకూరు మండలం లోని కామారం గ్రామ పంచాయతీ కి సంబంధించిన రెవెన్యూ గ్రామం అయిన బ్రాహ్మణపల్లి ఊర చెరువు మత్తడి పూర్తిగా బీటలుబారి చెరువులోని నీరు వృథాగా పోతున్నది. పంట పండే సమయానికి నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి .సంబంధిత ప్రభుత్వ అధికారులు గాఢ నిద్రలో ఉండి పట్టించు కొని వైనం . నోటికి అందిన పంట అనతి కాలంలోనే ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. రైతులు దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు . ఈ చెరువు క్రింద సుమారు వంద ఎకరాల మాగాణి రబీ పంటలు ఖరీఫ్ పంటలు రెండు పంటలు పండే ఈ చెరువు నీరు మత్తడి మరమ్మతులు చేస్తే నీరు వృధా కాకుండా రెండు పంటలు పండుతాయని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.



# బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఘోర పరాభవం తప్పదు
### వికలాంగుల సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపు
### ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ



**దేవరుప్పుల ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య):**

బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ స్వామి నాయక్ అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండలంలోని ధర్మగడ్డ తండా గ్రామంలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశం భూక్య యాకుబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే వికలాంగుల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందన్నారు. వికలాంగులను మోసం చేయడమే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా.. పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. స్థానిక సంస్థలు, మరి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వానికి వివిధ రూపాల్లో నిరసన తెలుపనున్నట్లు వెల్లడించారు. వికలాంగులు చాతగానోళ్లు వయసు మీద బడ్డ ముసలోళ్ళు కాళ్లు లేనోళ్ళు చేతులు లేనోళ్ళు కండ్లు లేనోళ్ళు ఏమి చేయలేనోళ్లు పేదోళ్లు కాబట్టే మా బాధలు మీకు పట్టవా ముఖ్యమంత్రి తక్షణమే వికలాంగులకు 6వేలు చేయూత పెన్షన్ దారులకు 4వేలు రూపాయలు ఇవ్వాలని లేదంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం సి.పి.హెచ్.పి.ఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు ఎండి గోరిబా ఉపాధ్యక్షులుగా బూడిద శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా భూక్య దస్రు కోశాధికారిగా బూడిద యాదమ్మ సహాయ కార్యదర్శిగా ధరావత్ నీమా యాకు కార్యవర్గ సభ్యులు ఆకుల యాదమ్మ భూక్య స్వరూప గూగులోత్ చావలి లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ.ల చైతన్యం మన ఆలోచన సమితి లక్ష్యం: చంద్రశేఖర్



**జనగామ జిల్లా,సూర్య ప్రతినిధి అగస్ట్ 03):-**

రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్యం చేసి చైతన్య పరచడమే మన ఆలోచన సమితి లక్ష్మమని ఆ సంస్థ జనగామ జిల్లా కన్వీనర్ గునిగంటి రామకృష్ణ అన్నారు ఆదివారం ఉదయం నర్మేట చౌరస్తా వద్ద మన ఆలోచన సాధన సమితి జెండ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు మా ఆ సా స స్థానిక నాయకుడు రంగు మురళి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ బీసీ నాయకుడు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న హైదరాబాద్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావం జరిగిందని తెలిపారు ఆత్మన్యూనాత భావం వదిలి సామరస్య వాతావరణంలో శాంతియుతంగా మన హక్కులు సాధించేందుకు చైతన్యవంతులమై సమిష్టిగా రాజ్యాధికర దిశ వైపు అడుగులు వేసే ప్రయత్నంలో భాగంగా ప్రతి గ్రామానికి ఈ ఆలోచన చేరవేస్తున్నామని ఇందుకు బీసీ సమాజాల నుండి మంచి స్పందన లభిస్తుందనీ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరించిన రంగు మురళి గౌడ్ మాట్లాడుతూ బీసీలు తమ వాటా తమకు కావాలని అడిగే స్థాయికి వచ్చారని ఇప్పుడు బీసీలు రాజ్యాధికారానికి రావడం అనివార్యమై%అ% పరిస్థితులు ఉన్నాయని లక్ష్యసాధనకు బీసీలంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని సూచించారు నాడు మన పూర్వీకులు ఆగ్రకుల నాయకుని కచ్రం బండివెనకాల పరిగెడుతున్నామని అన్నారు ఈ పరిస్థితి నుండి బయట పడాలని అందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చూపాలని కోరారు ఇంకా ఈ సమావేశంలో జిల్లా నాయకులు పన్నీరు సత్యం ప్రజ్ఞాపురం శ్రీధర్ కంద కట్ల శ్రీనివాస్ బొల్లు ఉప్పలయ్య పెండ్లి శివ గోపాల చారి కొన్ని తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీట

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 3.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేసిందనడానికి నూతనంగా రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి యధావిధిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ వైద్యా సదుపాయలు పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచిందని,రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు లబ్ది పొందుతారని అన్నారు.నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య మరణం పార్టీకి తీరని లోటు....




**మహబూబాబాద్ ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య)**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు,పట్టణ కమిటీ కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్య మరణం విప్లవోద్యమానికి తీరని లోటని,మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలియ జేస్తున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ హలవత్ లింగన్న అధ్యక్షతన కామ్రేడ్ తెల బోయిన లక్ష్మయ్య సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మండల వెంకన్న, గౌని ఐలయ్యలు మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మయ్య విద్యార్థి దశలో పి డి ఎస్ యు ఉద్యమంలో క్రియా శీలకమైనటువంటి పాత్రను పోషించాడని,తను విప్లవోద్యమానికి కేంద్రమైన బయ్యారం మండలం కారుకొండ గ్రామంలో జన్మించారన్నారు. ఆ ప్రాంతంలో చిన్నతనం నుండే పార్టీలో క్రియాశీలకమైనటువంటి పాత్రను పోషిస్తూ అనేక దాడులను ఎదుర్కొన్నాడని తెలిపారు.కామ్రేడ్ లక్ష్మయ్యను హతమార్చాలని పలువురు తీవ్రమైన ప్రయత్నాలు చేసినప్పటికీ వాటన్నిటిని తట్టుకొని దృఢంగా పార్టీ వైపు నిలబడ్డాడన్నారు. 2002లో మహబూబాబాద్ పట్టణంలో నివాసం ఏర్పాటు చేసుకుని నాటి నుండి నేటి వరకు మహబూబాబాద్ పట్టణంలో ప్రజా ఉద్యమంలో, కార్మిక ఉద్యమంలో, పేదల ఇండ్ల స్థలాల కోసం కాలనీ లా నిర్మాణం కోసం ,తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని, మహబూబాబాద్ పట్టణంలో పార్టీ విస్తీర్ణ కోసం ముఖ్యపాత్రను పోషించాడన్నారు. ఈ ప్రాంతంలో కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు సుపరిచితుడు గా ఉంటూ ప్రజల దైనందిన సమస్యల పరిష్కారంలో భాగస్వామిగా మారాడని, తాను లేని లోటును తీర్చలేనిది లేనిదని,కామ్రేడ్ లక్ష్మయ్య మరణం ప్రతి కార్యకర్తను కలిచివేసిం దన్నారు.తన ఆశయాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ నల్ల సుధాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రవి లు మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మయ్య మృదు స్వభావి ఆయన మరణం తన కుటుంబానికే కాక పేద ప్రజలకు తీరని లోటని నేడు దేశంలో మతోన్మాద శక్తులు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యమంలో తను లేని లోటు తీర్చ లేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బందారి ఐలయ్య, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పర్వత కోటేష్, కామ్రేడ్ శివారపు శ్రీధర్, బివిస్సి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ దార్ల శివరాజ్, ఉపోదయ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి చమ్మయ్య, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ బాధ్యులు గోవర్ధన్, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ శ్రీశైలం,పార్టీ జిల్లా నాయకులు గూగులోత్ సక్రు, మైల యాకయ్య, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, ఎండి జబ్బర్, ఎస్ కే బాబు, తిరుపతమ్మ, ఒకే పద్మ,గుజ్జు కృష్ణవేణి, సామ రజిత, తెలబోయిన కృష్ణ, దొడ్డ రాజు, చేపూరి సురేష్, తదితరులతోపాటు 300 మంది పార్టీ శ్రేణులు, బంధువులు పాల్గొన్నారు.



## బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన బిజెపి మండల నాయకులు.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 3.**



మండల అభివృద్ధి, పార్టీ విస్తరణ, ఇతర పరిస్థి తులపై వివ రించేందుకు బయ్యా రం మండల బిజెపి పార్టీ ప్రధాన కార్య దర్శి తుమ్మల శ్రీనివాస్ కోశాధికారి క్రాంతి కుమార్ ఆదివారం తెలం గాణ రాష్ట్ర బిజెపి చీఫ్ రామచంద్రరావును హైదరాబాదులో వారి నివాసంలో కలిసినట్లు ఆది వారం తెలిపారు. .ఈ సందర్భంగా బయ్యారం మండలంలో పార్టీ విస్తరణ గురించి వివరించినట్లు తెలిపారు. పార్టీలో పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.వాటిలో బయ్యారం చెరువు,కాలువ మరమ్మతులు, బయ్యారం పెద్ద చెరువు కు సీతారామ ప్రాజెక్టు నీరు తరలించడం, నీటి సమస్యలు, ఏజెన్సీలోని గిరిజనేతర రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించి తమకు చేతనైన సహాయం అందించి మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గోడకూలి వ్యక్తి మృతి

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 3.**



బయ్యారం మండలంలో వెంకట్రాంపురం గ్రామపం చాయతీ పరిధిలో ప్రమా దవశాత్తు గోడ కూలి మున గాల జంపన్న(49) ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో శిథిలావస్థలో ఉన్న గోడను డ్రిల్లింగ్ మిషన్ తో తొలగించే సందర్భంలో గోడ జంపన్న పై పడడంతో మృత్యువాత పడినట్లు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భూ కబ్జాదారుల నుండి కాపాడండి....

## 93 సంవత్సరాల వృద్ధుడి ఆవేదన....ఆగస్టు 12 న ధర్నా..

**మహబూబాబాద్ ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య)**

భూమిని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్న భూ కబ్జాదారుల ఆగడాలను భరించ లేక ఈ నెల 12 వ తేదీన స్థానిక తహసిల్దార్ ఆఫీస్ వద్ద యూసుఫ్ ఖాన్ అనే 93 ఏళ్ల కురు వృద్ధుడు ధర్నాకు సిద్ధమవుతున్నారు. ఈ విషయమై ఆదివారం మహబూబాబాద్ లో పట్టణానికి చెందిన ముస్లింలు స్థానిక ఈద్గాలో పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూసుఫ్ ఖాన్ కుటుంబ సభ్యులతో పాటు వివిధ పార్టీలకు, వివిధ కమిటీలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూసుఫ్ ఖాన్ కుమారుడైన అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జులై నెల 12వ తేదీన మండల సర్వేయర్ సర్వే ప్రకారం తమ హద్దులకు తాము రాళ్లు పాతుకోగా కబ్జాదారులు తొలగించడం జరిగిందన్నారు. ఈ విషయమై టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు నిర్లక్ష్యంతో ఉన్నారని, పోలీసుల నిర్లక్ష్యంతో మరింతగా రెచ్చిపోయిన కబ్జాదారులు ఆ భూమిలోకి వస్తే మిమ్మల్ని చంపేస్తామని, భూమిలోకి రానివ్వడం లేదని వారి ఆగడాలకు విసిగిపోయిన తన తండ్రి 93 ఏళ్ల యూసుఫ్ అలీ ఖాన్ ఈ నెల 12వ తేదీన స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నాకు సిద్ధమవుతున్నారని అన్నారు. కంకర్ బోడు మసీద్ అధ్యక్షులు మహమ్మద్ అదిల్ మాట్లాడుతూ ముస్లింల పై దౌర్జన్యాలు చేయడం మంచి పద్ధతి కాదని,ఇప్పటికైనా భూకబ్జా దారులు తమ వైఖరి మార్చుకోవాలని, ఇది ఒక కుటుంబ సమస్య కాదని, మహబూబాబాద్ లోని ప్రతి ముస్లిం సమస్య అని ఈ సమస్యను కలిసికట్టుగా ఎదుర్కొంటామని అన్నారు.ఇస్లేహ్ మాషిర కమిటీ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ మాట్లాడుతూ చాలా తేలికగా పరిష్కారం అయ్యే సమస్యను భూకబ్జాదారులు జటిలం చేసుకుంటున్నారని, యూసుఫ్ ఖాన్ కుటుంబం ఎలా సర్వే చేసుకున్నారో, పక్క వారు కూడా తమ తమ భూములకు సర్వే నిర్వహించుకోవడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని,మహబూబాబాద్ కు చెందిన రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని పక్క వారి భూమి కూడా సర్వే చేయడం వల్ల ఈ సమస్య అతి తేలికగా పరిష్కారం అవుతుందని, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయమై సానుకూలంగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని, ఈ నెల 12వ తేదీ యూసుఫ్ అలీఖాన్ ధర్నా చేయకముందే సమస్య పరిష్కారమైతే అందరికీ బాగుంటుందని, 93 ఏళ్ల కురు వృద్ధుడు తన హక్కుల కోసం ధర్నా చేయడం ముస్లిం సమాజానికి, ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ నాయక్, సయ్యద్ సాదిక్, నిజాం, మక్బూల్, నజీర్, అబ్దుల్ కలీం, యాఖుబ్ పాషా, ముజాఫర్, జియా, ఇంతియాజ్ ఖాన్, మహమ్మద్ అలీఖాన్, అలీమ్, ఫజల్, అన్వర్, ఫెరోజ్, అజీజ్, అజీమ్, సఫర్ పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా రాగం కొమురవెల్లి



**పాలకుర్తి ఆగస్ట్ 03 మేజర్ న్యూస్ (సూర్య)**

మున్నూరు కాపు సంఘం పాలకుర్తి మండల అధ్యక్షులుగా రాగం కొమురవెల్లి పటేల్, ఉపాధ్యక్షులుగా సుతారి శ్రీనివాస్ పటేల్, గౌరవ అధ్యక్షులుగా మారెపెల్లి అంజయ్య పటేల్ లు ఎన్నికయ్యారు.ఆదివారం వరంగల్ మున్నూరు కాపు సంఘం భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, జిల్లా గౌరవ అధ్యక్షులు గౌనేని రవీందర్ పటేల్ విశిష్ట,ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాగం కొమురవెల్లి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల బాబూరావు పటేల్, బొబ్బల శ్రీనివాస్ పటేల్, దోకూరి రాజయ్య పటేల్, వీరమల్ల బాబయ్య పటేల్, సోమేశ్వర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబ సభ్యులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం




**పాలకుర్తి ఆగస్ట్ 03 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో కన్న గట్టయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి బియ్యం,కూరగాయలు,నిత్యావసరాలను ఆయన అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన ఇరుకుల్ల మహేష్కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జిడి హరీష్,ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవరుప్పుల (కొడకండ్ల) ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య):**

తోటి స్నేహితుడు అనారోగ్యంతో మరణించడంతో అతనితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. తమకు తోచినంత సహాయం చేసి ఇంకా మానవత్వం ఉందని ఆ స్నేహితులు నిరూపించారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి సహాయం చేసిన సదరు స్నేహితులకు బాధిత కుటుంబంతో పాటు గ్రామస్తులు వారిని అభినందించారు. కొడకండ్ల మండలంలోని మొండ్రాయి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 టెన్త్ బ్యాచ్ కి చెందిన భానోత్ జాంబ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తోటి టెన్త్ బ్యాచ్ మిత్రులు అంతా కలిసి రూ.68 వేలు నగదును మరణించిన తోటి మిత్రుడి కుటుంబానికి అందజేశారు. మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కె. నరసింహ డి. సోమని ఆర్. యాకయ్య బి. సుధాకర్ టి. ఉపేందర్ డి. వెంకన్న ఏ. సమ్మయ్య ఏ. కుమారస్వామి వై. విజయ భారతి స్వర్ణలత ఆర్థిక సహాయం అందించిన వారిలో టెన్త్ బ్యాచ్ మిగతా మిత్రులు కూడా ఉన్నారు.



## గిరిజనేతర రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేత



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 3.**

మండలంలోని గిరిజనేతర రైతులు గిరిజన రైతులు అనేక సంవత్సరాల నుండి భూమిని నమ్ముకొని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు.వారికున్న వనరులు ప్రధాన సమస్య సాగు భూమి, శనివారం భూభారతి ప్రదాత, రైతు సంక్షేమ సంఘం కమిషన్ నాయకులు ఎం.సునీల్ కు రైతు వేదికలో రైతు సాగు యాత్ర లో బాగంగా రైతు సాగు,భూ సమస్యలపై సలహాలు సూచనల అందించారు.ఈ సందర్భంగా మండల రైతులు నాయిని ఇంద్రారెడ్డి,తుమ్మల శ్రీనివాస్,ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక అంశాలను భూభారతి సునీల్ కు మెమోరాండం ఇచ్చి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు పట్టాలు ఉన్న, సాదా బైనమా ద్వారా పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. భూ భారతిలో పట్టాలు ఉన్న రైతులకు పార్టేషన్,సాధాబైనమా ద్వారా గిరిజనేతరులకు నష్టం వాటిల్లే విధంగా ఉన్నట్లు,ఎరువులు తెచ్చుకోవాలన్న పంటలను అమ్ముకోవాలన్న భూమి హక్కు పత్రాలు ఉంటేనే ఈ ప్రాంత సాగు గిరిజన రైతులకు మాత్రమే లాభం చేకూరు తుందని వారి దృష్టికి తీసుకువచ్చారు.అనేక రోజులుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఈ ప్రాంత రైతులు గుర్తించినట్లు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సునిల్ రైతులతో మాట్లాడుతూ దీనిపై భూభారతిలో అనేక కీలక అంశాలను పొందుపరచాల్సి, ఉందని, గిరిజన, గిరిజనేతర,ఇతరులు రైతులు నష్టపోకుండా సాగు రైతులు నష్టపోకుండా ఈ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలగకుండా భూభారతి సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల వెంకటరెడ్డి,బందెల కళింగ రెడ్డి,హచ్చు మండల ఆదర్శ రైతులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం చట్ట విరుద్ధం

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్




**గార్ల మేజర్ న్యూస్ (సూర్య)**

కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం చట్ట విరుద్ధమని ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కట్టెభోయిన శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన జీవో నెంబర్ 98 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 50 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మున్నేరు ప్రాజెక్టును పెండింగ్ లో ఉంచి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. మున్నేరు ప్రాజెక్టును జీవోలకు, సర్వేలకు పరిమితం చేసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు త్రాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేయడమే గాక మున్నేరు నీళ్లను సైతం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేసే కుట్రలో భాగంగానే మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించడానికి 98 జీవోను విడుదల చేస్తూ 162 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టడానికి సిద్ధపడిందన్నారు. 100 కోట్లతో రూపాయలతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల డోర్నకల్ కారేపల్లి కామేపల్లి ఖమ్మం రూరల్ మండలాలకు సాగు, తాగు నీరు అందుతుందని తెలిపారు. పాలక పక్షాలు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల పట్ల పూర్తి వివక్ష పూరిత వైఖరి అవలంబించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. జీవో నెంబర్ 98 ను రద్దు చేసి, మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి జంపాల వెంకన్న రాగం రమేష్ కృష్ణ మూర్తి దారావత్ వీరన్న కట్టెభోయిన భిక్షమయ్య సక్కు దార్ల నాగేష్,మల్లారపు భిక్షం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవంకి ప్రతి ఒక్క ఆదివాసీ కదలాలి

### -ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ పిలుపు

**కొత్తగూడ, ఆగస్టు 03 (మేజర్ న్యూస్ (సూర్య)**

ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ప్రతి ఒక ఆదివాసి స్వేచ్ఛగా కదిలి వేడుకల్లో పాల్గొనాలని "ఆదివాసి సమన్వయ సంఘాల కమిటీ" పిలుపునిచ్చారు.కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసి సేన,ఆదివాసి ఉద్యోగుల సంఘం, ఏటిఏ,పిటిఎఫ్,ఏఈడబ్ల్యూసిఏ సంఘాలు అన్ని కలిసి ఆదివాసి సమన్వయ కమిటీగా ఏర్పాటు చేసి "ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ఆదివాసీలు ప్రతి గ్రామంలో గూడెంలో ఉదయం 09:00 గంటలకు ఆదివాసి జెండా ఎగరవేసి గ్రామాలలో ఉన్న ఆదివాసి దొరపటేళు ,మహిళలు, గ్రామస్తులు, యువతి, యువకులు, ఉద్యోగులు అందరూ కొత్తగూడ మండల కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, తుడు%శీ% దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర, తుడుం దెబ్బ మండల నాయకులు పేనక సతీష్, ఈసం వెంకన్న,కొట్టెం నాగేశ్వరరావు, అలం జంపయ్య, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, అదివాసి సేన కల్తీ నరేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగబోయిన ప్రశాంత్, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధబోయిన బిక్షం, చుంచ సారయ్య దొర,వాసం నర్సయ్య, కల్తీ ఎల్లయ్య వట్టం సాయిలు, వాసదర్,జెజ్జరీ శివ కృష్ణ, పెనక ప్రభాకర్, ఏంపల్లి క్రిష్ణ, అలెం సాంబయ్య, సిద్దబోయిన లక్ష్మి నారాయణ, ఆదివాసి నిరుద్యోగ సంఘం ఇర్ప శ్రీ కాంత్, తాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడిన కార్యకర్తలకు పదవులు అవే వస్తాయి

**టి ఎస్ ఈ జి సి సభ్యులుగా నియామకం**

**మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి.**



**కొత్తగూడ, ఆగస్టు 03 (మేజర్ న్యూస్ (సూర్య)**

కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా నారాయణరెడ్డి కి వరించిన వరం వారు గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా డైరెక్టర్ గా చైర్మన్ గా పార్టీ బాధ్యతలు చేపట్టి రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు ఎన్నో కష్టాలను చవి చూసిన వారుఆనాడుఏజెన్సీప్రాంతంలో నిర్బంధ ంలో అన్ని సమస్యలకు తట్టుకొని కాంగ్రెస్ జెండా మోస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నారు వారి యొక్క పార్టీ సేవలను గుర్తించి తెలంగాణ, రాష్ట్రమంత్రివర్యులు సీతక్క, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి ఆదేశాల మేరకు నూతనంగా రాష్ట్ర రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ తెలంగాణ గా అధికారికంగా నియమకం చేశారు. ఈ సందర్భంగా చల్లా నారాయణరెడ్డి, మాట్లా డుతూ.కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి కష్టపడిన వారికి పదవులు తప్పకుండా వస్తాయి దానికి నేనే నిదర్శనం నాపై నమ్మకంతో నాకు ఇంత ఉన్నతమైన స్థానాన్ని గౌరవాన్ని ఇచ్చిన మా అక్క, మంత్రి సీతక్కకు ఎన్ని జన్మలెత్తిన వారి రుణం తీర్చుకోలేము వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తానని కార్యకర్తల సమస్యలను కష్టాలను పట్టించుకుంటామని అని తెలిపారు. నా పదవికి సహకరించిన ములుగు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు. అన్ని మండలాల అధ్యక్షులు మండల నాయకులకు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూఫ్ సింగ్.మాజీ జెడ్పిటిసి కొత్తగూడ పులుస పుష్పలత శ్రీనివాస్.కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీకాడబోయినజంపయ్య.మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్. సొసైటీ డైరెక్టర్ బోనగిరి యాకయ్య.మండల అధికారప్రతినిది ఇర్ఫరాజేశ్వర్.కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి.నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్ యాదవ్.కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్.జిల్లా ఓబీసీ నాయకులువల్లపు రంజిత్.కొత్తగూడ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈర్య నాయక్.కొత్తగూడ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కే దాసు ప్రసాద్. మండల నాయకులు గుంటుక రమేష్ , శ్రీను.కొత్తగూడ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కే ఉపేంద్ర చారి.కొత్తగూడ టౌన్ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు వెలుదంటి వేణు.కొత్తగూడ టౌన్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా. తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులకు సన్మానం

## దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల ఆగస్టు 3 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్వంత గ్రామం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చర్లపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న స్వగృహ నిర్మాణానికి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులతో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగానే వారి స్వగృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్ సీతారాంపురం గ్రామశాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ నాయకులు బోనగిరి యాకస్వామి తోటకూరి పాండు కృష్ణ రామచంద్రు నాయక్ కాడబోయిన వెంకన్న రెడ్డిరాజుల రమేష్ జక్కుల గంగరాజు దౌపాటి నరసయ్య దౌపాటి రవి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**పెద్దవంగర, ఆగస్టు 3, (సూర్య న్యూస్)**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని సాయి గార్డెన్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి కేకు కట్ చేసి స్నేహితులందరితో హావాభావాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లికార్జున చారి మాట్లాడుతూ జీవితంలో స్నేహితుల మధ్య తారతమ్యాలు, స్వార్థం, కష్టనష్టాలు లేకుండా నాకు నువ్వు-నీకు నేను ఉన్నామనే భరోసాను కల్పిస్తూ ఒక దశలో తల్లిదండ్రుల కంటే ఎక్కువ స్నేహితులే ఉన్న సందర్భాలను గుర్తు చేస్తూ ప్రజాస్వామ్యంలో స్నేహితులు సమాజంలో ఎంతో ఆదర్శంగా ఉన్నటువంటి సందర్భాలను మనం చూస్తూనే ఉన్నామని ప్రతి ఒక్కరు స్నేహభావాన్ని అలవర్చుకొని ఉండాలన్నారు. స్నేహమేరా జీవితం అంటే అనే విధంగా స్నేహితులు కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఈదునూరి శ్రీనివాస్, కోశాధికారి ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, సభ్యులు ముత్తినేని శ్రీనివాస్, అనపురం రవి, జలగం సతీష్, గూడా వెంకటేశ్వర్లు, మొర్రిగాడుదుల శ్రీనివాస్, పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి, ఉపాధ్యక్షులు రాయరపు రాజు, పానుగోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప**

**కొత్తగూడ ఆగస్టు 03 (మేజర్ న్యూస్ (సూర్య)**

కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప పిలుపునిచ్చారు.కొత్తగూడ మండల కేంద్రం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల కు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వపథకాలు వివరిస్తూ మండల కేంద్రం లోని వర్తక,వ్యాపార సంస్థల వారికీ మరియు ప్రజలకు పంపిణీ చేశారు. నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామ స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని నేడు గ్రామాల్లో సీసీ రోడ్లు,ఉచిత బియ్యం,మరుగుదొడ్లు,యూరియా సబ్సిడీ ఉచిత గ్యాస్,ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ఇలా అనేక పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్,సీనియర్ నాయకుడు తోటకూరి మధు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీనివాస్,సీనియర్ నాయకులు బానోత్ హరిలాల్, తుపాకుల పరుశురాం,గుగులోత్ రూప్లా నాయక్,చేవ్వ రాంచందర్,వాసు, గంగాపురపు బిక్షపతి, బోడ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి బియ్యం అందజేత

## 2004-05 టెన్త్ పూర్వ విద్యార్థులు



**దేవరుప్పుల ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన వర్రె ఐలయ్య తండ్రి వర్రె సోమయ్య ఇటీవల మరణించగా ఐలయ్యతో పదవ తరగతి చదువుకున్న 2004-05 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆదివారం ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసాని రాజు నాయకపు శేఖర్ సంగి మహేష్ మానుపాటి ఉపేందర్ మేకపోతుల యాకయ్య గనుపాక ప్రభాకర్ గనుపాక నర్సింహా బోననగి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**ఆత్మకూరు ఆగస్టు 03, మేజర్ న్యూస్ (సూర్య):** అనారోగ్య కారణంగా మానసిక వ్యదతో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకొని చికిత్స పొందుతూ వ్యక్తి మరణించిన సంఘటన ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్ళగా సీఐ ఆర్ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నీరుకుళ్ళ గ్రామంలో మృతుడు పోతరాజు వీరయ్య అనారోగ్య కారణంగా జీవితంపై విరక్తి చెంది ఈనెల రెండో తారీకు తాను వ్యవసాయం కోసం తెచ్చుకున్న గడ్డి మందు తాగడం వలన తన కుమారుడు పోతరాజు బిక్షపతి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం ఈ నెల మూడో తారీకు మరణించారన్నారు. కేసు ఫైల్ చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ ఆర్ సంతోష్ తెలిపారు.

## స్నేహమేరా జీవితం.... స్నేహమేరా శాశ్వతం

**కాటారం, ఆగస్టు 03, మేజర్ సూర్య న్యూస్:** సృష్టిలో అందరి కర్తవ్యాన్ని బాధ్యతను నిర్వర్తిస్తూ వజ్రం కంటే విలువైనదిగా స్నేహం ఉంటుందని వివరిస్తూ పలువురు పలు కాలాలపాటు తన స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. అమ్మల ప్రేమను పంచి నాన్నల బాధ్యతలు నేర్పి అక్కలా జాగ్రత్తలు చెప్పి తమ్ముడిలా పేజీలు పెట్టి గురువుల కర్తవ్యాన్ని గుర్తుచేస్తూ జీవిత భాగస్వామ్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సృష్టిలో అందరి స్థానాలను భర్తీ చేసేవాడే నిజమైన స్నేహితుడు. స్నేహానికి కులం మతం జాతి హోదా వయసులో ఇలాంటివేగా ఏది ఉండవని కొందరు నేర్పిస్తున్నారు. భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలోని తేజస్విని (గాంధీ) జూనియర్ కాలేజీలో 2005/06 బ్యాచ్ కు చెందిన నలివేణి వేణుగోపాల్, శ్రీమంతుల వేణు, ప్రభు, గోనె సుధాకర్ రెడ్డి , పెండ్యాల నరేష్, గండి సుమన్, మాస పత్రి నరేష్ లు గత రెండు దశాబ్దాల నుండి స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వృత్తిపరంగా వేరువేరుగా తమ జీవితాలను కొనసాగిస్తున్నప్పటికీ కనీసం 2 నెలలకు ఒకసారైనా వారు కలుసుకొని స్నేహానికి మారుపేరు తామే అంటూ నిరూపిస్తున్నారు. ప్రస్తుతం స్నేహమనేది ఫోన్లకు వాట్సప్ లకు మాత్రమే పరిమితమై అవసరమున్న సమయంలో మాత్రమే మాట్లాడుకోవడం నటించడం కొందరిలో కనిపిస్తున్నదనేది నిష్టుర నిజం. అన్ని మంచి చెడులను పంచుకునేందుకు ఆ భగవంతుడు స్నేహితుడు అనే వాడిని పుట్టిస్తూ ఉంటాడని నిజమైన స్నేహితుడు ఉన్నవాడే అసలైన ధనవంతుడు అనేది అక్షర సత్యం.ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం ను ప్రపంచ స్నేహితుల దినోత్సవం అందరూ వీలైన తీరులో జరుపుకుంటారు....



### రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో

# మాఫీ చేయకపోవడం సిగ్గుచేటు

## రైతు సంఘం మండల మహాసభను జయప్రదం చేయండి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పయ్యావుల భిక్షపతి



**దేవరుప్పుల ఆగస్టు 03 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రైతు సంఘం మండల మహాసభను మండలలోని ధర్మాపురం గ్రామంలో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు అ సభను మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పయ్యావుల భిక్షపతి పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో మోడీ అధికారంలో 2014లో వచ్చిన నాడు స్వామినాథ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం తెస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చి 11 సంవత్సరాల అవుతున్నప్పటికీ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయకపోగా అనేక రైతు వ్యతిరేక విధానాలు చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. నేడు రైతుల పోరాట ఫలితంగా రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను విరమించుకోవడం జరిగిందని కానీ అట్టి చట్టాలను నేడు దొడ్డిదారిన విద్యుత్ సవరణ చట్టాన్ని, మార్కెట్ ముసాయిదా చట్టాన్ని తీసుకువచ్చి విద్యుత్తును మార్కెట్లను అంబానీ అదానీ జోడీకి అప్పగించడం కోసం కుట్ర చేస్తున్నారని మోడీ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం కోనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయకపోవడం సిగ్గుచేటని రైతులకు పంట రుణాలను ఇవ్వకుండా బ్యాంకులో ప్రాణాలిక లేకుండా బుక్ అడ్జస్మెంట్ చేస్తూ రైతులను ఇబ్బంది పాలు చేస్తున్నారని, మండల ంలోని పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ ల పది సంవత్సరాల నుండి నత్త నడకన అత్యంత నిర్లక్ష్యంగా నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారని కాబట్టి తక్షణమే వాటిని పూర్తి చేసి మండలంలోని చెరువులో కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని కాబట్టి మండలంలోని రైతులు మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు కొత్త ఉప్పలయ్య, కున్న మల్లయ్య, కాసర్ల యాదవరెడ్డి, ఎనగండుల పరశు రాములు, నర్సయ్య, సత్తయ్య, ఉప్పునూతల సత్తయ్య, కాసాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా బండి దీపక్

**కురవి ఆగస్టు 3, మేజర్ న్యూస్ (సూర్య):** మహబూబాబాద్ జిల్లా గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా కురవి మండల నల్లెల గ్రామానికి చెందిన బండి.దీపక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా పరిశీలకులు గునిగంటి. కమాలకర్ తెలిపారు.శనివారం మహబూ బాబాద్ జిల్లా కేంద్రం లో ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా కమలాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గౌడ యువజన సంఘం ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు వచ్చి మొదటగా మహబూబాబాద్ జిల్లాల్లో అన్ని గౌడ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ లో అధ్యక్షులు గా నల్లెల్ల గ్రామనికి చెందిన బండి దీపక్ గౌడ్ అధ్యక్షు లుగా,ఉపాధ్యక్షులుగాడిపెల్లి.చరణ్ గౌడ్ గౌరవ అధ్యక్షులు- నలమాస.సాయి గౌడ్ఎన్నికైనట్లు తెలిపారు.అనంతరం బండి దీపక్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని , గౌడ బిడ్డల ఆశయాల ఆకాంక్షకనుగుణంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలోజిల్లానాయకులుముత్యం. వెంకన్నగౌడ్,జేరిపోతుల .వెంకన్నగౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,బెల్లంకొండ.శ్రీనివాస్ గౌడ్ యూత్ జిల్లా సలహాదారులుమండ విక్రమ్ గౌడ్ గండివీరేందర్ ,గంధసిరి.వేణు,ముంజాలరాజేందర్ పెద్దిఅనిల్ , అయిలి వీరేందర్.తదితరులు పాల్గొన్నారు.

